# సౌదామిని సౌందర్యం

ఈ కోయిలాన్‌లో ఏడు నెలల ఇరవై తొమ్మిది రోజుల నుండి నాముందు నడుస్తున్న మెరుపు తీగను చూస్తున్నాను! వెంబడిస్తున్నాను! కలలు కంటున్నాను! ఎన్ని కలలో! రంగు రంగుల హరివిల్లులు!

రేపటి నుండి నా కలల్ని యదార్థం చేసుకోవాలి! గుండె మోయలేని ఈ తియ్యని కలల బరువు నుండి నాకు వాస్తవ జగత్తు కావాలి! రేపటితో అన్ని సుస్వప్నాల చిక్కు ముళ్ళ నుండి విముక్తి పొంది, ఆమె పసుపు పచ్చని మెడలో పసుపు తాడుతో మూడు ముళ్ళు వేసే అవకాశాన్ని సొంతం చేసుకోవాలి! అబ్బా! రేపు ఎంత దూరంగా ఉంది!

తెలుగు దేశంలో, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో లెక్చరర్‌గా ఉంటూ, పార్టు టైం ఎన్. సి.సి. ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్న నేను, ఎన్. సి.సి. ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగా ఎన్నిక చేయబడి, అరేబియా సముద్రం ప్రక్కన ఉన్న ఈ కోయిలాన్‌లో (ఇంగ్లీషులో క్విలన్ అంటారు) విసిరివేయ బడిన వార్త విన్నప్పుడు హరీ! హరా! అనుకొన్నాను.

కాని నా ఆలోచనలకు భిన్నంగా, భయాలకు దూరంగా, కన్నుల పండుగగా ఉన్న కోయిలాన్‌ను చూసిన తర్వాత ఒహోహో అను కొన్నాను.

మొట్ట మొదటి రోజున నా రూం నుండి మొదలియారు బిల్డింగ్ వరకు సగం దూరం సిటీ బస్సులో వచ్చి, అక్కడ నుండి మా ఆఫీసు ఉన్న దేవర్లీ పేలస్ వరకు నడవాలనే ఉద్దేశంతో నడుస్తుండగా నాకన్నా నాలుగడుగులు ముందు నడుస్తున్న లావణ్య రాశిని చూసిన తర్వాత ప్రవరుడు కూడా హరీ! హరీ! అనడే అనుకొన్నాను.

నాలో కోయిలాన్‌ను చూడక ముందు, చూసిన తర్వాత దృష్టి భేదం అనంతంగా పెరిగిపోయింది!

అసలు సౌదామినిని చూసిన తర్వాత నుండి నాలో ముందు నుంచి ఉన్న కొన్ని అభిప్రాయాలే ఆమె సౌందర్య ప్రవాహంలో కొట్టుకొనిపోయాయనడం అతిశయోక్తి కాదు.

సౌదామిని మొదలియార్ బిల్డింగ్ ఏరియాలో ఉంటున్నది. కోయిలాన్‌లోని అత్యాధునికమైన కట్టడాలున్న ప్రాంతమది. నేను ఆ ప్రాంతానికి రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న కడపాకడలో రూము తీసుకొని ఉంటున్నాను. రోజూ నేను కడపాకడ నుండి మొదలియార్ బిల్డింగ్ వరకూ బస్సులో వచ్చి, అక్కడ నుండి దేవర్లీ పేలస్ వరకు నడిచి వెళ్ళడం దిన చర్యగా నిర్ణయించుకొన్నాను. పోస్టు అండ్ టెలిగ్రాఫు డిపార్టుమెంటులో క్లర్కుగా పని చేస్తున్న సౌదామిని ఆ ఏరియాలో నుండి దేవర్లీ పేలస్‌కు కొంచెం దగ్గరగా ఉన్న తన ఆఫీసుకు నడిచి వెళ్ళడం ఆనవాయితీగా పెట్టుకొన్నది కాబోలు!

నేను తొమ్మిదిన్నరకు బస్సు దిగగానే సర్వ సాధారణంగా నడుస్తున్న ఆమె రూపం కనబడేది!

మొదటి రోజున ఆమె వెనుక యూని ఫాంలో నడుస్తున్న నన్ను చూసి కొంచెం సంకోచ పడింది. రెండవ రోజు నా ముఖ కవళికలు పరిశీలించి ఆ ప్రాంతం వాణ్ణికాదని నిర్ధారించుకొని ఆశ్చర్యపడి నట్లుంది! మూడవ రోజున నన్ను చూసి ముసి ముసిగా నవ్వు కొన్నది! ఇక అక్కడ నుండి ఆమె ముందు నడవటం, నేను వెనుక నడవటం సాధారణ కార్యక్రమమై పోయింది!

ఆమెది ఏమి నడక! నా గుండెల్లోని మధురోహలకు తాళ మాలిక!

ఆ సమున్నత విగ్రహం నడుస్తుంటే అజంతా, ఎల్లోరాలోని శిల్పాలు చైతన్య వంతాలై నడుస్తున్న భ్రమ కల్గేది!

ఆ నడకలో దర్పం, హుందాతనం, సౌకుమార్యం,



జె. భాను

లాలిత్యం చెట్టా పట్టాలు వేసు కున్నట్లుండేవి.

పురుష హృదయాలలో కోర్కెల నాగు బాముల పడగలు విప్పించే సమ్మోహన సంగీతం ఆమె సౌందర్యం!

కొండకొమ్మున ఉండి తలక్రిందుగా చెంగలించే వినీల కాంతుల సెలయేరు భూపతనం అయ్యే ముందు, నునుపైన బండ రాళ్ళపై అటూ ఇటూ ముద్దుగా కొట్టు కొంటున్నట్లుగా ఆ దీర్ఘమైన కేశపాశం!

ఆ కేశ పాశంలో నవ్వులు చిందిస్తున్న మల్లె పూలున్న భగవంతుని సృష్టి హస్తం ఆమె రూపాన్ని చిత్రించ పెట్టడంలో పరిణతి పొందిందేమో అని పిస్తుంది!

కల్మషం, కళ్మలంలేని కోయిలాన్ రాజ వీధిలో, పచ్చని కొబ్బరి చెట్లు పోకచెట్లు నీలాలకేసి తొంగిచూచే ఆ సుందర ప్రకృతి లో ఆ సుమధుర మూర్తిని ఎన్ని నాళ్ళు నుంచి చూస్తున్నా తనివి తీరదే!

రోజూ దేవళ్లి పాలెస్‌లోని నా ఆఫీసు గదిలో కూర్చుని చుట్టూ ఆవరించిన సముద్రపు పోటు నీటిని చూస్తుంటే, నా గుండెను కూడా మధుర అవ్యక్త భావాలు క్రమ్ముతున్నా భావన కల్గేది నా సీటు ప్రక్కన ఉన్న మిత్రుడు దాదాపు నాకన్నా పదేళ్ళు పెద్దవాడు ఐ. కె. అబ్రహాం నా వైఖరి గమనించే కాబోలు అప్పుడప్పుడు "మిత్రమా! ఏదో పారేసు కొన్నట్లు కనపడ తున్నావ్!" అనేవాడు ఆంగ్లంలో నేను నవ్వి నా పనిలో మునిగి పోయే వాణ్ణి!

కోయిలాన్‌ని మళయాళీలు 'కొల్లం' అని వ్యవహరిస్తారు. అది పాత పేరట! కొల్లం నిజంగా క్రీన్‌లేడ్ అనడంలో ఏ మాత్రం ఆశ్చర్యం లేదు. కాశ్మీరు నేను చూడలేదు గాని సుందరతా విష యంలో అఖిల భారత స్థాయిలో పోటీ ఏర్పాటు చేస్తే కోయిలాన్‌కు తప్పకుండా ఏదో బహుమానం రావడం ఖాయం అని నా అభిప్రాయం.

దూర దూరంగా కప్పబడిన అందమైన ఇళ్ళు. ఆ ఇళ్ళ ఆవరణల్లో అక్కడక్కడ ఇష్టం వచ్చి నట్లు మొలచిన కొబ్బరి చెట్లు, పోకచెట్లు, కర్ర పెండలం గుబుర్లు! పచ్చగా కన్నులకు హాయిగా మనస్సుకు ఆహ్లాదంగా ఉండేదే ప్రకృతి! అటూ, ఇటూ ఉన్న ఇళ్ళ మధ్య ఎంతో నీటైన రోడ్లు!

ఎండలో ఆకు పచ్చని సిరితో అందగిస్తూ, వెన్నెలలో చంద్ర కిరణాల్ని ఆస్వాదిస్తున్న కొల్లాం ఉల్లంలో ఉల్లాసమైన ప్రవాహాన్ని ప్రవహిస్తుంది!

"కొల్లాం వెళ్ళిన వాడికి ఇళ్ళు జ్ఞాపకంరాదు" అనేనానుడి అక్కడే బాగా ప్రచారంలో ఉంది.' బహుశః ఈ కొల్లాం అందం కొల్లంలోని అందం ఇతరుల్ని అంత బందీలుగా చేస్తుందనే అర్థంలో కావచ్చు. నాకు ఇళ్ళు జ్ఞాపకం రాక పోవడం లేదు గాని, కోయిలాన్ రాబోయే ముందుగా పెళ్లి యూరుతో పెళ్ళి చూపుల కోసం వెళ్ళి చూసె, పిల్ల నచ్చిందనే భావం కల్గిన ఆలోచన మాత్రం విస్మృతి పథంలో పడిందనాలి. దీనికి కేవలం కొల్లంలోని సౌదామిని కారణమా? ఏమో ఇది నిశ్చయంగా చెప్ప లేను. ఏమైనా నాలో అంతర మథనం ప్రారంభ

# చక్రడోల

పక్షికే సమస్య ఉంది?
చెట్లకేం బాధ్యత ఉంది?
పశువులకేం ప్రశ్న ఉంది?
మనిషికి లేనిదేముంది? ?
తన దంటూ... ఓ
హద్దూ.. పద్దూ.. తన ఒళ్ళూ..
తన వాళ్ళూ...
పరిధి గీసిన వృత్తంలో
గుంజకు కట్టిన గానుగెద్దులా
గిర గిరా తిరుగుతూ... యుగాల
ఆ వృత్తాలు చిత్రిస్తూ...
మరడీ మనిషి!... సమస్య లేందే
బ్రతకడు! !..
గారడీ మనిషి!.. సృష్టిలో మాజిక్
ప్రదర్శిస్తూ ..
తాను మాత్రం తిరోగమిస్తూ!..
చూసిందే చూస్తూ! ..

-వి సంపత్కుమారాచార్య

మైంది. పాత భావాలు పునాదుల కదలిపోయాయి. దానికి తోడు ఇంటి దగ్గర నుండి వారాని కొకటి చొప్పున వచ్చే ఉత్తరాల బాణాల్లో నా గుండె గురిని గురిచేసి ప్రశ్న తలెత్తుతూ ఉంటుంది. నేను ఆ ప్రశ్నకు పనిలో నిగిలి విషయాలు ఏ కరువు పెట్టి జాప్యం చేస్తూ వస్తున్నాను.

పాపం! పద్మిని! ఏమను కొంటున్నదో? ఏమైనా అనుకోనీ! మునిగి పోయిందేమిటి? నేను తాళి కట్టానని చేతిలో చెయ్యేసి చెప్పలేదుగా! పెళ్ళి చూపులు చూసిన ఆకర్షణ కట్టుకోడం సాధ్యమా? ఇంకానయం, ఆనాడే! అప్పుడు కల్గిన అభిప్రాయా లకు అనుగుణంగా నేను గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఉన్న ట్లయితే ఇప్పుడు ఈ అవకాశం మూసుకొని పోయేదే!

పెళ్ళి చూపులు అయిన తర్వాత పదిహేను రోజులకు కోయిలాన్ రావడం విధి విలాసం! ఇక్క డను రాకుండా ఉంటే ఆదానికి అర్థం ఆకర్షణ ఆకర్షణలో ఉన్న పరమార్థం [illegible] చేసే మధురిమ ఒకత్వం అందకుండా పోయే విధంగా నేను [illegible]

మంచి గమనంతో ముందు నడుస్తున్నది సౌదామిని ఇంకా పి అండ్ టి బిల్డింగ్ రెండు నిముషాల దూరంలో ఉన్నది. గవర్నమెంటు హాస్ప టల్ దాటితే ఇక వచ్చేది పి అండ్ టి బిల్డింగే వాళ్ళగేటు వరకు వెళ్ళి ఒక్కసారి తల [illegible] మామూలు నవ్వు నవ్వింది ఉన్నట్టుండి విరిసి కొని పడే కెరటం మీద నిండు చందమామ కిరణం తళుక్కు మన్నట్లుగా నా గుండెల్లోని రక్తపు వెల్లువ ఆ నవ్వులో పోయింది

ఆ మనిషి నాదైతే ఆ నవ్వు నాసొంతం
అది తేల్చుకోడానికి ఒక్క రోజు

నేను నడుస్తున్నాను రెండు ఫర్లాంగుల దూరంలో ఉన్న దేవళ్లి పాలెస్ నవ్వు తున్నది తెల్లగా ఈ రోజు ఇంకా రమణీయంగా కనబడు తున్నది నాకళ్ళకు సౌదామిని నవ్వు విషం ఇంకా నా రక్తంలో వర్తిస్తున్న దన్నమాట

అంతలో నాకు ఎదురుగా వస్తున్న సైకిల్ మీద రక్తం కారుతున్న ముఖానికి ప్రథమ చికి త్సగా కట్టు కట్టి, తొమ్మిది సంవత్సరాల పిల్ల వాడిని తీసుకొని వస్తున్నాడు ఒక మనిషి

నా మనస్సులో రెండు నెలల క్రిందట జరిగిన మరో సంఘటన వెంటనే తిరిగింది

ఆ రోజు —మొదలియారు బిల్డింగ్స్ దాటిన తర్వాత నేను వస్తున్నానా? లేదా? అంతే ఒక్క చూపుతో ప్రసరించి, కొంచెం దూరంగా ఉన్న నన్ను చూసి, ముందుకు సాగి పోతున్నది. నేను ఆ సుందర విగ్రహాన్ని చూస్తూ జనాన్ని తప్పించు కొంటూ నడుస్తున్నాను.

ఆఫీసులకు, కాలేజీలకు, స్కూళ్ళకు వెళ్ళే సమయం కాబట్టి అందరిలో హడావిడి తొందర బడి పిల్లలు అటు, ఇటూ గెంతుతూ నడుస్తున్నారు. కార్లు, ఆటోలు, సైకిళ్ళు, స్కూటర్లు, తిరుగు తున్నాయి. అంతలో తొమ్మిది సంవత్సరాల కుర్ర వాడు కాలుజారి పడిపోయాడు. ఎదురుగా కారు వస్తున్నది. అందరూ చూస్తూనే ఉన్నారు. ఓ క్షణంలో సౌదామిని ఆ కుర్రవాణ్ణి ఇవ తలకు లాగడం, కారు సర్రున ముందుకు వెళ్ళి సడన్ బ్రేకులో ఆగడం నేను దిమ్మెర పోయి చూస్తున్నాను. వెంటనే జనం జాతరలో మూగి నట్లుగ మూగారు. రకరకాల అభిప్రాయాలు కామెంట్స్ సౌదామినిని ఎంత ప్రశంసించారో వర్ణించ లేను నా కన్నులలో నుండి వెలువడిన భావాల భాషతో సౌదామినిని ప్రశంసించాను. సౌదామిని కన్నుల్లో స్నిగ్ధమైన కపోలాల్లో ఎంత సిగ్గు, సోయగం కని పడ్డాయని!

సౌదామిని సౌందర్యాన్ని మాత్రమే అంత వరకూ ఆరాధిస్తున్న నేను, ఆమె హృదయాన్ని చూడ గల్గాను! నా దృష్టిలో ఆమె ఇంకా ఎదిగి పోయింది. నా కన్నులు చూడ లేనంత సౌందర్యాన్ని, నాగుండె భరించ లేనంత మంచి తనాన్ని ఆమెలో చూశాను!

ఎప్పుడో చిన్నప్పుడు మా అమ్మమ్మ పాడు తుండే ఒక అపూర్వ గీతం యొక్క భావం నా హృదిలో మెదిలింది అప్పుడు ఎందుకో!

అతని హృదయం మధురమేనట! అధరం మధురమే నట! వేణువు మధురమే! గీతం మధురమే మధురాధిపతి యొక్క అఖిలం మధురం!

—అల్లాగే సౌదామిని చక్కదనం మధురం! సౌదామిని నడకల విన్యాసం మధురం! సౌదామిని సాహసం మధురం! సౌదామిని స్మరణే మధురం!

ఆఫీసులో అడుగు పెట్టాను తీయని ఆలోచ నలతో. మనసులో ఉషారుగా ఉంది. ప్రకృతి అంతా ఆహ్లాదంగా ఉంది.

మధ్యాహ్నం పోస్టులో ఉత్తరం వచ్చింది. మా

అమ్మ ఉత్తరం రాయించింది. వెల్లటూరు వాళ్ళు ఊపిరి సలప నీయడం లేదనీ, ఏడు నెలలుగా నా వద్ద నుంచి వచ్చే ఉత్తరాల్లో పెండ్లి విషయం 'అనీ తునీ' తేలడం లేదని, తిరుగు టపాలో నా ఉద్దేశం వెల్ల గక్కినా మంచిదే లేకపోయిన పక్షంలో పెళ్ళి నిశ్చయం చేస్తానని ఆ ఉత్తరం సారాంశం.

నేను వెంటనే ఉత్తరం రాశాను.

చక్కని కోడలే కావలసి వస్తే తొందర పడ వద్దని, వెల్లటూరులో పిల్లంటే ఎందుకో నా మనసులో పెద్ద ఆకర్షణగా లేదనీ, నా మీద నమ్మకం ఉంటే ఇంకో వారం రోజుల్లో, అన్ని విషయాలు వివరాలు, విశదంగా రాస్తానని నా ఉత్తరం.

ఇక నా ఆలోచనలన్నీ సౌదామిని మీదే కేంద్రీకరింప బడ్డాయి. రేపు నా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తాను. ఆమె సరే అంటే మిగతా ఆలోచన లన్నింటికీ స్వస్తి, వారి సౌందర్యం, సౌశీల్యం నా ఆస్తి అనుకొన్నాను. గుండెలో ఏదో తీయని వూహల మొగ్గలు! రేపటికి ఆ మొగ్గలు వికసిస్తాయి. వికసించిన పువ్వులతో సౌదామిని హృదయాన్ని పూజించాలి!

రేపు! గుండెలో గుబగుబ్బాడించే వూహలు!

తెల్లవారింది. మబ్బుల్లో సూర్యుడు కనబడీ, కనబడకుండా దాగుడు మూత లాడు తున్నాడు. నెమ్మదిగా వీస్తున్న గాలిలో వేదాంతం ఉంది కాబోలు—ఎంతో ప్రశాంతంగా ఉన్నది.

రాత్రంతా మనసులో రిహార్సిల్ వేసుకొన్నాను— సౌదామినితో మాట్లాడ బోయే తీరు గురించి. ఆ రోజు మనస్సు ఎంత ఆవేగంగా ఉన్నది

మొదలియార్ బిల్డింగ్స్ దగ్గర సిటీ బస్సు దిగాను. ఆమె కోసం ప్రతీక్షిస్తున్నాను. అరగంట ముందు అక్కడకు చేరిన నేను మనసులో డైలాగులు చెప్పు కొంటున్నాను. మామూలు టైం తొమ్మిదిన్నర అయ్యింది. సౌదామిని ఇంకో ఐదు నిమిషాల్లో వస్తుంది అని మనసుకు సర్ది చెప్పు కొన్నాను. నా కన్నులు కలయ జూస్తున్నవి. గుండెలో రక్తం సుళ్ళు తిరుగు తున్నది!

పది గంటలు దాటింది. దైనందిక కార్యాలల్లో పాల్గొనే జనసందోహం! కార్లు! సైకిళ్ళు! స్కూటర్లు! కోలాహలం కేకలు! నాకు కనబడుతున్న లోకం ఆనందంగా ఉన్నది!

కానీ టైం గడిచే కొద్దీ నా మనసులో కొంచెం ఆందోళన, ఆవేగం మోసు లెత్తుతున్నది. ఏదీ నేను ప్రతీక్షిస్తున్న ప్రమదా?

పదిన్నర దాటింది! నాలో అసహనం కట్టలు తెంచు కొన్నది. శరీరం వేడెక్కింది! ఏదీ నన్ను ఆలరించి, నడయాడే మెరుపు తీగ?

పదకొండు గంటలు అయ్యింది. ఆమె రాలేదు! ఆ రోజు ఇకరాదు! అసలు రాదా? ఛీ! మనసు నోరు మూశాను.

చైతన్యం పోయినట్లుగా కాళ్ళీడ్చుకొంటూ ఆఫీసుకు వెళ్ళాను. నిన్నటి ఉత్సాహం అణగారి పోయింది! ఉదయం ఉన్న ఉద్వేగం నన్నుగిల్లి పోయిందా? సాయంత్రానికి మనసు దిటవు పరచు కొన్నాను. ఈరోజు ఏ కారణాలవల్లో రాక పోయినా, రేపు వస్తుంది గదా సౌదామిని! మరుసటి రోజు ఆమెకోసం ఎదురు చూశాను—రాలేదు.

ఈ ఎనిమిది నెలల్లో ఏనాడూ జరగని సంఘటన ఆమె రాకపోవడం! కారణాలు ఏమై ఉండవచ్చు? ఏవో రకరకాల ఆలోచనల నీడలు గుండెలో దాగుడు మూతలాడు కొంటున్నవి!

రోజులు వారాలైనాయి. నెలదాటి పోయింది సౌదామిని కనబడనే లేదు! 'ఏడు నెలలు మాట్లాడ కుండా మూగగా ఏడ్చిన మూర్ఖుడా! ఎనిమిదో నెల కూడా దాటిందిరా' అని నా మనసు నన్ను వ్యంగ్యంగా పరిహసించింది ఎవరో మహా రచయిత మాట —'నువ్వెక్కి దలచుకున్న రైలు జీవిత కాలం లేటు' అన్న మాట నా జీవితంలో సార్థకం కబోతున్నదా?

ఒక విధమైన నిర్వేదం, నిర్లిప్తత, నిరీహ నన్ను ఆవహించాయి. భగ్న ప్రేమికుడి లక్షణాలు నాలోనూ కనబడ్డాయి! మా ఆఫీసులో మిత్రులు ఆఫీసు బైట హితైషులు నన్ను చూసి రకరకాలుగా వూహించు కొన్నారు. కొందరు నన్ను డాక్టర్ని చూడ మని సలహా ఇచ్చారు. ఉన్న జబ్బు సరిగా కనుక్కో లేని డాక్టర్లు గుండెలో ఏర్పడ్డ శూన్యానికి చికిత్స చేస్తారా?

రోజులు బరువుగా నడుస్తున్నవి. నాగుండె ఆలోచనాతో బరువెక్కింది. ఇంతకాలం సౌదామిని కన బడ లేదంటే ఆమెకు పెళ్ళయి ఉండాలి! అది ఒక్కటే ప్రబలమైన కారణం! ఆమె నిశ్చింతగా నిబ్బరంగా జీవితాన్ని గడుపుతూ ఉంటుంది!

సౌదామినిని వరించిన వ్యక్తి నిజంగా అదృష్ట వంతుడు! మనస్సుకు చక్కిలి గింతలు పెట్టే చక్కెర బొమ్మ సౌదామిని! మంచి తనం రంగ రించుకొన్న పుత్తడి బొమ్మ సౌదామిని! ఇప్పుడు ఆ అదృష్టవంతుని అర్ధాంగి! నాలో ఒక విధమైన ఈర్ష్య, అసూయ, అసహనం, చేతగాని తనం చెట్టా పట్టాలు వేసుకొన్నవి.

సంవత్సరం పైన్నా ఒక్క మాట చెప్పలేదే ఆమె. నేనేమైనా అక్కడ వచ్చే వాణ్ణా? అంత సభ్యత తెలియదా నాకు? నేనైనా ఒక్కసారి మాట్లాడితే ఎంత బాగుండేది? ఏదో ఒక కల్పనా భావంతో, సభ్యతా శృంఖలాలు తగిలించుకొని, రేపు రేపు అనుకొంటూ వ్యర్థను రేపు కొన్నానేగాని, కొన్ని నెలల క్రిందటే, ఒక్క మాట 'ఐ లవ్ యూ సౌదామినీ!' అని అంటే ఆ వచ్చే సమాధానం ఎటు వంటిదైనప్పటికీ, సహించి, భరించే వాణ్ణి కానీ ఈనాడు చిగురాకులా, చలి మంటలా కరుగుతూ, కారిపోకుండా ఉండే వాణ్ణి కాదు గదా, ఒక కన్నె పిల్ల ఆశల్ని, ఇక్కడ సౌందర్య వ్యామోహంలో పడి, కాల రాసిన నాకు తగిన శాస్తి జరిగిందా? ఒ. దెప్పినీ. . విధి—ఉన్నది. తప్పకుండా ఉన్నది.. అను కొన్నాను.

ఇంటికి ఉత్తరం రాశాను—'అమ్మా! నీఇష్టమే.. నా ఇష్టం" అని మనసును వశపర్చుకొని, కోర్కెలకు కళ్ళెం వేసుకొని, గుండె రథాన్ని నడుపు తున్నాను.

ఒకనాడు సాయంత్రం షాపింగ్‌కు వెళ్ళాను అంద మైన కోయిలాన్ ఆరాత్రి సమయంలో వసంత కాలంలో కోయిల కూతలా మనోరంజనంగా ఉంది. ఆ నియాన్ లైట్ల ప్రవాహం నాలో మోహన రాగాన్ని ఉద్దీపింప జేస్తున్నది. ఒక్కోసారి ఏ యువతైనా సౌదామినిలా కనబడితే గుండెలో రక్తం ఒక్కసారి ఆగుతున్నది. అణచుకొన్న వూహలు తిరగబడి పాత జ్ఞాపకాల్ని రేకెత్తు తున్నవి పరిణతి పొందని అనుభవం మచ్చిక కాని జంతువులా వెర్రాడుతుందేమో! బలవంతంగా వాంఛల కన్నులు మూశాను.

మఫ్లర్ కోసం క్లాత్ అండ్ ఉలెన్ ఎంపోరియం మెట్లు ఎక్కు తున్నాను. మెట్ల పైన ఎదురుగా సన్నగా, పీలగా, కళాహీనమైన యువతిని వెంట బెట్టుకొని, ఒక అరవై ఏళ్ళ వృద్ధుడు కన్పించాడు. ఆ యువతి నెమ్మదిగా దిగు తున్నది ఆ వృద్ధుడి చేతి ఆసరాతో. నేను సగం మెట్లు ఎక్కే టప్పటికి నా దగ్గరకు ఆ ఇద్దరూ వచ్చారు.

ఎందుకనో ఆయువతి నన్ను చూసి ముఖం తిప్పుకొన్నది. అరే! నేను గుర్తు పట్టాను. .గుర్తు పట్టాను.. . అనుమానం లేదు! కాని. . ఇదేమిటి? ఏమైంది—సౌదామినికి ఏమైంది? హరించుకు పోయిన అందం? వికృతమైన రూపం! వాన కురిసిన మేఘాల్లా రంగు వెలిసిన రోజాలు, ప్రలోభ పెట్టిన శోభ కరువైన, ఆనవాల స్థానంలో చిక్కి, శల్యమై సొగసు కోల్పోయిన వికారపు మూర్తి ! ఓ! భగవాన్! ఏమిటిది? ఏమిటి?

నా కలలు మండే అగ్నిలై నన్ను తరిమాయి! నా ఆరాధన వ్యథయై నన్ను క్రుంగ దీసింది. నా సంకల్పం స్వప్నమై అదృశ్యమైంది! నేను భరించలేక పోయాను. అక్కడ నిలవ లేకపోయాను. ఒక్క పూవున ఎంపోరియం పై మెట్టు మీదకు వెళ్ళి స్తంభాన్ని ఆనుకొని కళ్ళు మూసు కొన్నాను మెరిసి ఆరిన మెరుపుతీగ! నా గుండె పట్టున పడి లిన సొలపు తీగ!

*



"సరిగమ పదనిస"

కె. ఎస్. ఆర్. స్వామి (బెంగుళూరు).